ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

కొత్తగూడెం గణేష్ టెంపుల్, జనవరి 27: జిల్లాలో ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశించారు. ఈ పరీక్షల నిర్వహణపై వారితో ఆయన సోమవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో సమీక్షించారు. ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 22వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి 5 నుంచి 25వ తేదీ వరకు మిగతా పరీక్షలు ఉంటాయన్నారు. మొదటి సంవత్సరం 10,173 మంది; రెండవ సంవత్సరం 10,062 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. ప్రాక్టికల్ పరీక్షలకు జిల్లాలో 65 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెండు సెషన్లుగా పరీక్షలు ఉంటాయని వివరించారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, కొత్తగూడెం ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సులోచనారాణి, ఎగ్జామినేషన్ కో-ఆర్డినేటర్ అరవింద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి' అర్జీల స్వీకరణ

కొత్తగూడెం టౌన్, జనవరి 27: ఐడీవోసీ సమావేశ మందిరంలో సోమవారం 'ప్రజావాణి'ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పంపారు.

'పేట' మున్సిపాలిటీకి అధికారులు వస్తున్నారు..!

కె.సుజాత (ఇన్‌చార్జ్ కమిషనర్)

షాహిద్ మసూద్ (ప్రత్యేకాధికారి)

అశ్వారావుపేట, జనవరి 27: ఇప్పటివరకూ మేజర్ పంచాయతీగా ఉన్న అశ్వారావుపేట.. ఇటీవలే మున్సిపాలిటీగా మారింది. తాజాగా, అధికారులను కేటాయిస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ టీకే. శ్రీదేవి సోమవారం ఉత్తర్వులు జారీ చే శారు. పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కె.సుజాతను ఇన్‌చార్జ్ కమిషనర్‌గా, ప్రత్యేకాధికారిగా వరంగల్ ఆర్‌డీఎంఏ మున్సిపల్ కమిషనర్ షాహిద్ మసూద్‌ను నియమించారు. వెంటనే విధుల్లో చేరాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అశ్వారావుపేట, పేరాయిగూడెం, గుర్రాలచెరువు పంచాయతీల విలీనంతో 22 వార్డులుగా అశ్వారావుపేట మున్సిపాలిటీని ఏర్పాటు చేసినట్లు ఉత్తర్వుల్లో ఉంది.

ప్రకటన

ఇందుమూలముగా నాకుయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యాచన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయుచుకొని **దేరంగుల మలాతి** W/o. **దేరంగుల వీరభద్రం, వయస్సు :** 45సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం:** ఇ.నెం.11-99, జయలక్ష్మీ టాకీస్ దగ్గర, దమ్మపేట గ్రామం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్, ఖమ్మం, దమ్మపేట మండలపరిషత్, కొత్తగూడెం సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా, దమ్మపేట గ్రామపంచాయితీ, దమ్మపేట గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా ఏ వార్డులకు, బ్లాకులకు సంబంధం లేకుండా ఇంటీరియర్‌గా వున్న భాగీ నివేశన స్థల సర్వే నెం. 1005/ఆ, **డాక్యుమెంట్ నెం: 3463/2018,** మింజుమలి 690 చ॥గ॥ స్థలమునకు సరియగు 576.92 చ॥మీ॥ల భాగీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** దమ్మపేట టు పాల్వంచ పోవు ఆర్ & బి రోడ్డు, ఆస్తికొలత:80అడుగులు, **దక్షిణము:** కంభంపాటి వెంకటేశ్వరరావు గారి స్థలము, ఆస్తికొలత : 77.9 అడుగులు, **పడమర:** కొరెంపల్లి వీర నాగయ్య గారి స్థలము, ఆస్తికొలత : 80అడుగులు, **ఉత్తరము:** పాలెం సుబ్బారావు గారి స్థలము, ఆస్తికొలత : 77.6 అడుగులు.

ఇట్లు : **గంధ్ర దీనదయాళ్**
అడ్వకేట్ & నోటరీ, సత్తుపల్లి
ఖమ్మం జిల్లా, సెల్ : **9848578963**

రేపు బీఆర్ఎస్ నిరసన

టేకులపల్లి, జనవరి 27: గ్రామసభలో అధికారులను ప్రశ్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలు నలుగురిపై అక్రమంగా అట్రాసిటీ కేసులు నయోదు చేయడానికి నిరసనగా బుధవారం ఉదయం 10:00 గంటలకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం టేకులపల్లిలో యన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదట రైతు భరోసా సంక్రాంతికి కానుకగా ఇస్తామని అన్నారని, తిరిగి జనవరి 26 అని చెప్పి రైతులను మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు హాజరవుతారన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that Smt. **GUGULOTH SAROJA** W/o. Veeranna, **Aged :35**Years, **Occ:** House wife, **R/o.** H.No. 20-2-166,Indira Nagar Colony, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

RCC building bearing H.No. 20-3-25 part with a plinth area of 200 Sq. feet in the house site of an extent of 115.55 Sq yards or 96.61 Sq.Meters situated with in Municipal limits at Haritha College area, Indira colony, Palvoncha Town and Mandal, Bhadradri KothagudemDistrict, SRO Limits of Kothagudem,bounded by: **EAST:** Municipality Road, **WEST:** House of Mood Renuka, **NORTH:** Remaining house of Vendor 20-1-25, **SOUTH :** Municipal Road.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:27.01.2025

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that Smt **PATTA PARIMALA** W/o. Babu Rao, **Aged :449**Years, **Occ:** House wife, **R/o.** H.No. 20-4-209/1, Hamali Colony, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

ACC Sheet roofed house bearing H.No.20-4-66 with a plinth area of 120 Sq.feet in the house site of an extent of 93.33 Sq.yards or 78.03 Sq.meters situated with in Municipal limits at Hamali colony, Palvoncha Town and Mandal, Bhadradri KothagudemDistrict, SRO Limits of Kothagudem,bounded by: **EAST:** Municipal Road 21 Feet, **WEST:** House of Gajjela Rambayamma 20-4-61, 21 feet, **NORTH:** House of kanakadurga 20-4-66/1, 40 feet, **SOUTH :** House of Vijaya Kumar 20-4-65, 40 feet.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:27.01.2025

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **MALLARAPU VIKRAM,** S/o. Srinivasa Rao, **Aged : 29**Years, **Occ:** Cooli, **R/o.** H.No. 22-6-181, Vanama Colony, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

RCC building bearing H.No. 22-6-181 (PTN No.1108007554) with a plinth area of 200 Sq. feet in the house site of an extent of 144.71 Sq yards of 120.99 Sq Meters Situated with in Municipal limits at Vanama colony, Palvoncha Town and Mandal, Bhadradri KothagudemDistrict, SRO Limits of Kothagudem,bounded by: **EAST:** Vacant Place of Venkateswarlu, **WEST:** House of pagilla Dhanalaxmi, **NORTH:** Municipal CC Road, **SOUTH :** House of Vani

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:27.01.2025

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

ప్రశ్నిస్తే కొడతారా..?

మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

చంద్రుగొండ, జనవరి 27: ''అన్ని అర్హతలున్న వారికి ప్రభుత్వ పథకాలు ఎందుకు రాలేదని అడిగితే కొడతారా..? పథకాల అమలులో అవినీతి అక్రమాలను, లోపాలను ఎత్తిచూపితే దాడులు చేస్తారా..?'' అని, రాష్ట్ర ప్రభుత్వాన్ని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సూటిగా ప్రశ్నించారు. చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడ్డ జీసీసీ ఉద్యోగి కొడెం రవిని సోమవారం పరామర్శించారు. అనంతరం, విలేకరుల సమావేశంలో మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రజాసమస్యలపై. ప్రభుత్వ పథకాల అమలులో లోపాలపై ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకుడు మేడా మోహన్‌రావుపై కాంగ్రెస్ పార్టీ దాడి దిగడం దారుణమన్నారు. ఈ దాడిని అడ్డుకోబోయిన జీసీసీ ఉద్యోగి కొడెం రవికి తీవ్ర గాయాలయ్యాయని చెప్పారు. బెండాలపాడులో కలెక్టర్ ఫండ్, నాబార్డ్ నిధుల్లో మొత్తం అవినీతి జరిగిందని, దీనికి కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రధాన కారకులని విమర్శించారు. ''మా ఓపికకు కూడా ఓ హద్దు ఉంటుంది. బీఆర్ఎస్ క్యాడర్‌పై మరోసారి దాడికి దిగితే చూస్తూ ఊరుకోం. అంతకు మించిన స్థాయితో ప్రతిదాడులు తప్పవు'' అని హెచ్చరించారు. సమావేశంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకట నారాయణ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కొణకండ్ల వెంట కరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దార వెంకటేశ్వర రావు, నాయకులు నరుకుళ్ల సత్యనారాయణ, సూర వెంకటేశ్వరరావు, భూపతి రమేష్, గుగులోత్ రమేష్, కళ్లెం వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

ఎమ్మెల్సీ కవిత పరామర్శ

చంద్రుగొండ, జనవరి 27: కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడి ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు మేడా మోహన్‌రావును, జీసీసీ తాత్కలిక ఉద్యోగి కొడెం రవిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని, దాడికి కారణాలను తెలుసుకున్నారు. ''కాంగ్రెస్ దాడులను తిప్పికొట్టాలి. కార్యకర్తలకు అండగా ఉంటాం'' అని పిలుపునిచ్చారు. అక్కడ ఉన్న అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తోనూ మాట్లాడారు.

అశ్వారావుపేటలో..

అశ్వారావుపేట (ములకలపల్లి), జనవరి 27: బెండాలపాడు గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడిపై కాంగ్రెస్ దాడిని మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాశ్‌రావు, ములకలపల్లి జడ్పీటీసీ మాజీ సభ్యురాలు సున్నం నాగమణి, మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు తీవ్రంగా ఖండించారు. వారు సోమవారం అశ్వారావుపేటలో పార్టీ సమావేశంలో మాట్లాడారు. ''అసలైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందలేదని అధికారుల దృష్టికి తీసుకురావడం తప్పా..?'' అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ఇటువంటి దాడులు ఎన్నడూ జరగలేదన్నారు. ప్రజాసమస్యలపై బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్సోళ్ల దాడులకు, పోలీసోళ్ల కేసులకు ఏమాత్రం బెదరదని స్పష్టం చేశారు. నాయకులు సత్యవరపు సంపూర్ణ, జుజ్జూరపు శ్రీరామమూర్తి, తాళంసూరి, చిప్పనపల్లి బజారయ్య, మోటూరి మోహన్, చరణ్, తగరం హరి తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి, జనవరి 27: బీఆర్ఎస్ నాయకుడిపై దాడిని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు ఖండించారు. గుంపెనలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు చల్లా రాంబాబు, పెద్ద గౌండ్ల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేటలో..

దమ్మపేట, జనవరి 27:చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కోడెం రవిపై కాంగ్రెస్ నాయకుల దాడి సిగ్గుమాలిన చర్య అని బీఆర్ఎస్ మండల కార్యదర్శి దొడ్డా రమేశ్ సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడూ ఇలా జరగలేదని, ప్రశాంతంగా ఉన్న అశ్వారావుపేట నియోజకవర్గాన్ని దాడుల పేరుతో పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనపై నిలదీస్తే దాడులు చేయడం సిగ్గు చేటన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలి

మాట్లాడుతున్న తహసీల్దార్ ముజాహిద్

బూర్గంపహాడ్, జనవరి 27: ఆపదలో ఉన్న నిరుపేదలకు సాయం చేస్తే భగవంతుడికి సాయం చేసినట్లేనని తహసీల్దార్ ముజాహిద్ అన్నారు. సోమవారం మండలంలోని మోరంపల్లిబంజర రైతువేదికలో చేయూత ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి సమాజంలో ప్రతి వ్యక్తి స్వార్థంతో జీవిస్తున్నారని అలాంటి సమాజంలో ఎవరి జీవితం వారిదేనన్నారు. నిరుపేదలను ఆదుకోవాలనే సంకల్పంతో చేయూత ట్రస్టును ఏర్పాటు చేసి ఆర్థిక సాయం అందిస్తూ పేదరిక కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న ట్రస్టుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మేడం లక్ష్మీనారాయణరెడ్డి, సారెడ్డి దామోదర్‌రెడ్డి, అలవాల సీతారామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భవానీ, ట్రస్టు గౌరవ అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, కైపు లక్ష్మీనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి జె.మల్లారెడ్డి, కోశాధికారి పుట్టే రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయాలను నిలబెట్టేందుకు కృషి చేయాలి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సేవా అధ్యక్షురాలు రమ

ఇల్లెందు రూరల్, జనవరి 27: అంతరించిపోతున్న కళలు, సాంప్రదాయాలను నిలబెట్టేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఇల్లెందు ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు వీసం రమ అన్నారు. సోమవారం వైసీవోసీ క్లబ్‌లో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువును ప్రారంభించి మాట్లాడారు. అంతరించిపోతున్న సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసే విధంగా బొమ్మల కొలువును ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అనంతరం మహిళలు వేసిన రంగవల్లులు, సెట్టింగులను పరిశీలించారు. ఆటాపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీమణి శారద, డైరెక్టర్ పీపీ, పా సతీమణి సునీత, డైరెక్టర్ ఈ అండ్ ఎం సతీమణి హరిణి, మహిళా క్లబ్ అధ్యక్షురాలు మధురవాణి, సుమరాంచందర్, జీఎం సెక్యూరిటీ సతీమణి రోజా, మహిళా క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా విద్యాచందన

ఇల్లెందు, జనవరి 27: ఇల్లెందు మున్సిపాలిటీ పా లక వర్గం ముగిసిన సందర్భంగా ఇల్లెందు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనను ప్రభుత్వం నియమించింది. సోమవారం నుంచి ఇల్లెందు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా కొనసాగుతారు.

రేపు సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

కొత్తగూడెం టౌన్, జనవరి 27: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ మహిళల సీనియర్స్ జట్టు ఎంపిక పోటీలను ఈ నెల 29న నిర్వహించనున్నట్లు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నవీన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పాల్వంచ కేఎల్ఆర్ డిగ్రీ కాలేజీలో బుధవారం ఉదయం 10 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. పురుషుల సీనియర్స్ జట్టు ఎంపిక పోటీలు కొత్తగూడెం సెయింట్ జేవీఆర్ స్కూల్‌లో ఫిబ్రవరి 2న ఉంటాయని తెలిపారు. మరింత సమాచారానికి 94934 66866 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

గీత కార్మికులకు శిక్షణ

అశ్వారావుపేట, జనవరి 27: కాటమయ్య రక్షకవచ్ పథకంలో బాగంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు ఒక రోజు శిక్షణ ను మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో సోమవారం బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ విజయలక్ష్మి ప్రారంభించారు. కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. చెట్లు ఎక్కడంలో మెళకువలపై నిపుణులు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మణరావు, దుర్గయ్య, ఎక్సైజ్ సిబ్బంది భరత్, గ్రామ పెద్దలు కొనకళ్ళ కృష్ణ, బైగాని కృష్ణ, లక్ష్మీనర్సు, చెన్నారావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం పుస్తకాలు అందజేత

పాల్వంచ, జనవరి 27: రాజ్యాంగం పుస్తకాలను విద్యార్థులకు అఖిల భారత ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం పాల్వంచ అధ్యక్షుడు కాల్వి భాస్కర్ సోమవారం అందజేశారు. నాయకులు కాల్వ ప్రకాష్‌రావు, రాజేందర్, వాసుమల్ల సుందర్‌రావు, ప్రభాకర్, కొప్పుల వెంకన్న, ప్రవీణ్, గండూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో ఆరు నెలల జైలు

భద్రాచలం, జనవరి 27: భద్రాచలానికి చెందిన తన్నీరు లక్ష్మికి భద్రాచలం ప్రథమశ్రేణి న్యాయమూర్తి శివనాయక్ చెల్లని చెక్కు కేసు లో ఆరు నెలల జైలు శిక్ష, రూ.3 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. నజీముున్నీసాబేగం వద్ద లక్ష్మి సొంత ఖర్చుల కోసం చెక్కును హామీగా ఇచ్చి డబ్బు తీసుకుంది. నిర్ణీత గడువులోగా డబ్బు చెల్లించకపోగా నజీముున్నీసాబేగం చెక్కును బ్యాంకులో వేగాయ చెక్కు బౌన్స్ అయింది. దీంతో ఆమె కోర్టును ఆశ్రయించగా న్యాయమూర్తి సోమవారం పై విధంగా తీర్పు చెప్పారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

డీటీకి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

టేకులపల్లి, జనవరి 27: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ పీఆర్‌టీయూటీఎస్ అధ్యక్షుడు మోతిలాల్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ముత్తయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్తాన్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బీఎం విజయనిర్మల, జిల్లా ఉపాధ్యక్షుడు టీ.రవీందర్, నాయకులు రమేశ్‌బాబు, రమణ, నాగునాయక్, స్వామి, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన బీటీపీఎస్ సీఈ

క్రీడాకారులను అభినందిస్తున్న సీఈ బిచ్చన్న

మణుగూరు టౌన్, జనవరి 27: కేటీపీఎస్ 5వ దశలో టీజీ జెన్కో హాకీ, బాస్కెట్‌బాల్, ఇంటర్ సర్కిల్ టోర్నమెంట్ మూడు రోజులు జరిగాయి. టోర్నమెంట్‌లో బీటీపీఎస్ క్రీడాకారులు పాల్గొని బాస్కెట్‌బాల్ ఈవెంట్‌లో ప్రదర్శన కనపర్చి తృతీయ స్థానంలో నిలిచారు. వీరిని బీటీపీఎస్ సీఈ బిచ్చన్న అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఈలు, డీఈలు, స్పోర్ట్స్ సెక్రటరీ కల్తీ నర్సింహారావు, జట్టు కెప్టెన్ ఉదయ్‌కుమార్, రవితేజ, విజయ్‌రాం, నాగు ఏశ్వరరావు, సాజీద్, డి.రమేశ్, గని, సతీశ్‌రెడ్డి, రాయ్ సాహెబ్, అమీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఇల్లెందు అధ్యక్షుడిగా బోనగిరి

కోరం కనకయ్యను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

ఇల్లెందు, జనవరి 27: ఇల్లెందు వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడిగా బోనగిరి రవికిరణ్, ప్రధాన కార్యదర్శిగా కటకం సత్యేంద్రకుమార్, కోశాధికారిగా తీర్థాల నాగరాజుతోపాటు సభ్యులను ఎన్నుకున్నారు. సోమవారం ఇల్లెందులో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు నూతన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యను సన్మానించారు. కార్యక్రమంలో దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, రవికుమార్, సదానందం పాల్గొన్నారు.

మరణంలోనూ వీడని బంధం

భర్త కాలం చేసిన మూడో రోజే తోడుగా వెళ్లిన భార్య

కర్నె సోమయ్య, నాగమ్మ దంపతులు

మణుగూరు టౌన్, జనవరి 27: మూడుముళ్లు, ఏడు అడుగులతో ఏర్పడిన ఆ బంధం కాటికి చేరే వరకు అలాగే కొనసాగింది. అనారోగ్యంతో భర్త మృతిచెందిన మూడు రోజుల వ్యవధిలోనే తానూ కాలం చేసింది. 'నీవెంటే నేనూ..' అంటూ తన భర్త వద్దకు వెళ్లిపోయింది. ఈ విషాదకర ఘటన మణుగూరులో చోటుచేసుకుంది. మణుగూరు మండలం పగిడేరు గ్రామానికి చెందిన కర్నె సోమయ్య (72) అనారోగ్యం కారణంగా ఈ నెల 24న మృతిచెందారు. కాగా, సోమయ్య మరణాన్ని అతడి భార్య నాగమ్మ (66) తట్టుకోలేకపోయింది. జీవితాంతం తోడునీడగా ఉంటానన్న వివాహం నాటి ప్రమాణాలను గుర్తుచేసుకుంటూ మదనపడుతూ ఉంది. ఈ క్రమంలో సోమవారం నాగమ్మ కూడాగుండెపోటుతో మృతిచెందింది. కాగా, మూడు రోజుల వ్యవధిలో వృద్ధ దంపతులు మృతిచెందడంలో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా, వీరి కుమారుడు కర్నె రవి ప్రముఖ సామాజిక కార్యకర్త.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, జనవరి 27: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి సోమవారం ముత్తంగి అలంకారంలో దర్శనమివ్వగా భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు.

సానికొమ్ము శంకర్‌రెడ్డిని గెలిపించాలి